# చింతామణి రాగము 56 వ మేళకర్త జన్యము ఆదితాళము

ప. దేవి బ్రోవ సమయమిదే
అతివేగమే వచ్చి ॥దేవి

అ. నావెతలు దీర్చి కరుణించవే
శంకరి కామాక్షి ॥దేవి

చ. లోకజనని నాపై దయ లేదా
నీదాసుడ గాదా
శ్రీ కాంచివిహారిణి కల్యాణి
ఏకామ్రేశ్వరుని ప్రియాభామయై యున్న నీ
కేమమ్మ భారమా వినుమా తల్లి ॥దేవి

చ॥ రేపు మాపని జెప్పితే నేవినను ఇక తాళను నేను
ఈప్రొద్దు దయసేయవే కృపజూడవే
నీపదాబ్జములే మదిలో సదా యెంచి నీ
ప్రాపె కోరి యున్నానమ్మ మోదముతో నన్ను ॥దేవి

చ॥ శ్యామకృష్ణుని సోదరి కౌమారి బింబాధరి గౌరి
హేమపాంగి లలితే పరదేవతా
కామాక్షి నిను వినా భూమిలో ప్రేమతో
కాపాడే వారెవ రున్నారమ్మ నన్ను ॥దేవి